# Andhra Jyothi

## Postal stamp on LV Prasad on 5th

clip 1 Edition: Hyderabad Clip Date: 2-September-2006 Page No: 8 Clip Height/Width: 5 cm/9 cı


### 5న ఎల్వీ ప్రసాద్ పేరున పోస్టల్ స్టాంప్

హైదరాబాద్, సెప్టెంబర్1(ఆన్‌లైన్-సిటీబ్యూరో): దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత ఎల్.వి.ప్రసాద్ జ్ఞాపకార్థం భారత పోస్టల్ శాఖ ప్రత్యేక పోస్టల్ స్టాంపును విడుదల చేస్తోంది. ఈ నెల 5న నగరంలో జరిగే కార్యక్రమంలో కేంద్ర కమ్యూనికేషన్లు, ఇన్ఫర్మేషన్ శాఖ సహాయ మంత్రి షకీల్ అహ్మద్ ప్రత్యేక స్టాంపును విడుదల చేస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహిస్తారు. కేంద్ర గనుల శాఖ సహాయమంత్రి దాసరినారాయణరావు తదితరులు పాల్గొంటారని ప్రసాద్ గ్రూపు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌తోపాటు నగరంలో ప్రసాద్ గ్రూపు ప్రసాద్ మల్టీప్లెక్స్, ఐమాక్స్ థియేటర్లను ప్రారంభించిన విషయం తెలిసిందే.